# "గాసిప్ కోలమ్"

చాలా బాగా ఆకర్షించింది ఆ వార్త।

ఆ వారం పత్రికలలో ముఖ్యంగా సినీమా పత్రికలలో మెయిన్ హెడ్డింగ్‌గా వేసేరు ఆ వార్త।

"ప్రముఖ నటుడు 'కళశ్రీ', ప్రముఖ గాయకుడు 'గానశ్రీ'ల మధ్య యుద్ధం" అనే పేరుతో ప్రచురించేరా వార్తని. వెంటనే ఆ పత్రికని కొనేసేను. రెండురూపాయిలిచ్చి 'కళశ్రీ' అభిమానిని నేను మావూర్లో కళశ్రీ అభిమాన సంఘానికి ఆనరరీ ప్రెసిడెంట్‌ని కూడా। చిన్నసైజు గాయకుడ్నవటం చేత, సహజంగా 'గానశ్రీ' అభిమానిని। గానశ్రీ గాత్రమాధుర్యం నాకు యిష్టమైన వాటిలో ఒకటి।

చాలా ఆత్రంగా, ఒక్కబిగిని చదివేనా వార్తని, చివరివరకూ।

'నటశ్రీ' యింత పేరు ప్రఖ్యాతులు పొందడానికి తన గాత్రం ముఖ్యమనీ అటువంటిది యీనాడు 'నటశ్రీ' గాయకులను అలక్ష్యంచేస్తూ, ప్రకటనలివ్వటం తప్పనీ 'గానశ్రీ' ఆరోపణ। కేవలం తన నటనా సామర్థ్యంతో తనకెంతో పేరువచ్చిందనీ, తన సామర్థ్యాన్ని, ఇంకెవరో తమ గొప్పగా చాటుకోవటం అసమంజసం అనీ 'నటశ్రీ' వాదన

ఆఫీసులో ఇంటా, బయట ఎక్కడా యిదే వాదన। 'ఏమిటవుతుంది దీని ఫలితం' అని ఎవరో అన్నారు యింకో పత్రికలో యింకా ఎక్కువ వ్రాసేరనీ, అదీకొన్నాను

సుమారు రెండునెలలు పత్రికలలో ప్రముఖ వార్త అయి కూచుంది వాళ్ళిద్దరి మధ్య యుద్ధం। 'గానశ్రీ' యింకముందు తన ఏ చిత్రంలోనూ, తనకి గాత్రధారణ చెయ్యడూ, అని 'నటశ్రీ' హామీయిస్తే, తను యికపై 'నటశ్రీ'కి గొంతు ఎరువివ్వనని 'గానశ్రీ' శపథం చేసేడు

ఈ రెండునెలలూ వివిధ వార పత్రికలూ, మాస పత్రికలూ, ఆ వార్తవున్న ప్రతీ పత్రికా కొని చదివేను అత్యంతా సక్తితో।

మరో రెండునెలలు గడిచేయ్।

'గానశ్రీ' 'నటశ్రీ'కి యింకా ఎన్నో చిత్రాల పాటలకి గాత్రధారణ చేస్తూనే వున్నాడు 'నటశ్రీ' ఈమధ్యనే ఓ ఫాన్స్ ఎసోసియేషన్ తాలుకా, 'గానశ్రీ' సన్మాన సభలో 'గా న శ్రీ' సినిమారంగానికి చేస్తున్న సేవను కొనియాడేడు

ఓ ప్రముఖ పత్రిక సేకరించిన సమాచారం ప్రకారం, రెండు నెలలుపాటు వాళ్ళ 'గాసిప్'ని ప్రచురించిన పత్రికల సర్క్యులేషన్ సుమారు యాభై శాతం పెరిగిందట। 'గానశ్రీ'కి 'నటశ్రీ కి పాపులారిటీ హెచ్చింది

నాకుమాత్రం ఆ రెండునెలల పత్రికల ఖర్చు సుమారు యాభై రూపాయలయింది, అది లోటు బడ్జెట్‌లో అప్పుగా మిగిలింది

—ఆరెస్‌డబల్యూ